# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 20.04.2025 | 24 క్యారెట్లు 89,756.00 | కిలో వెండి 1,07,687.00 | 32 °C | సంపుటి:3 సంచిక:169

www.vishalabharati.com





3 లో

## ముచ్చటైన అన్నదమ్ముల 30ఏళ్ల రియల్ ప్రయాణం

### సిటీ రియాలిటీలో శాంతాశ్రీరాం మార్క్

- చేతి నిండా ప్రాజెక్టులతో నగరంలో విస్తరిస్తున్న కార్యకలాపాలు
- విశ్వసనీయత, కొనుగోలుదారుల నమ్మకం పొందడమే లక్ష్యంగా రియల్ వ్యాపారం
- మూడో దశకంలోకి అడుగు పెట్టిన సందర్భంగా శాంతాశ్రీరాం విజయపరంపర

## మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్, బీజేపీలే అడ్డు

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో అద్భుత ప్రగతి సాధించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ఆశించిన ప్రగతి సాధించిందని చెప్పారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. టోక్యోలోని రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించామని, మూసీ నది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



- ఢిల్లీని చూసి మనం గుణపాఠం నేర్చుకోవద్దా..?
- అభివృద్ధిలో ప్రపంచంతోనే మనకు పోటీ
- పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి
- మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్, రాష్ట్ర పురోగతి కీలకం
- అభివృద్ధిలో అందరి సహకారం అవసరం
- తెలంగాణలో డ్రై పోర్టు ఏర్పాటు చేస్తాం
- జపాన్‌లో రాష్ట్ర విద్యార్థులకు ఉద్యోగావకాశాలు
- మీ ఆలోచనలు ప్రభుత్వంతో పంచుకోండి
- జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో సీఎం రేవంత్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ పరిస్థితిని చూసి గుణపాఠం నేర్చుకోవాలని సూచించారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు తెలంగాణ అభివృద్ధికి కీలకమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల పెరుగుదల, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని సీఎం ముఖ్యమంత్రి కోరారు. ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని, సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం అందరికీ తెలుసని చెప్పారు.

**తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు..**

తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.

**సుమిదా నది సందర్శన..**

సుమిదా నదిని సందర్శించిన సీఎం రేవంత్ బృందం.. కాగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్‌లోని టోక్యో

..మిగతా 2 లో

## ధరణితో రైతులకు నరకం

- రైతులు చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగారు
- రైతులకు మేలు చేసేందుకు భూభారతి
- కాంగ్రెస్‌ను ప్రజలు మరో పదేళ్లు దీవిస్తారు
- తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తే ఉద్యోగులపై చట్టరీత్యా చర్యలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ ప్రభుత్వం 'ధరణి'ని తీసుకొచ్చి రైతులను కష్టాల పాలు చేసిందని.. లేని భూ సమస్యలను సృష్టించి వారిని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ చెప్పులరిగేలా చేశారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన

..మిగతా 2 లో



## మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

- హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో మంటలు
- వెంటనే అప్రమత్తమై ఆర్పివేసిన సిబ్బంది

2 లో

## వివాదాలకు కేరాఫ్‌గా గ్రూప్1

- నిరుద్యోగుల ఆశలు అడియాశలే
- నియామకానికి వీడని గ్రహణం
- ఫలితాలపై పలువురి అభ్యంతరాలు
- పిటిషన్లతో తుది నియామకాలకు హైకోర్టు బ్రేక్
- వ్యవహారం ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ

2 లో



## 22న ఇంటర్ ఫలితాలు

- ఉదయం 12 గంటలకు విడుదల..ఏర్పాట్లు పూర్తిచేసిన ఇంటర్ బోర్డు
- ఫలితాల తర్వాత రీ కౌంటింగ్, రీ వాల్యుయేషన్‌కు అవకాశం

2 లో


## కొందరినే టార్గెట్ చేస్తున్నారా..?

- 2వేల మంది ఫొటో షేర్ చేశారు
- వాళ్లను కూడా విచారిస్తారా..?
- లేక సెలక్టివ్‌గా కొందరినే పిలుస్తారా
- పోలీసులకు స్మితా సబర్వాల్ ప్రశ్నలు
- 'హెచ్‌సీయూ' కేసులో విచారణకు హాజరు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అక్కడ జంతువులు ఉన్నాయంటూ ఏఐ ఫొటోతో ప్రచారం జరిగింది. 'హాయ్ హైదారాబాద్' అనే ట్విట్టర్ యూజర్ ఓ ఏఐ ఫొటోను ట్వీట్ చేయగా.. స్మితా సబర్వాల్ దాన్ని రీట్వీట్ చేశారు. దీనిపై పోలీసులు ఆమెకు నోటీసులు పంపారు. మొదట స్పందించకపోయినా.. తర్వాత ఆమె ప్రభుత్వానికి

..మిగతా 2 లో



## ఎంఐఎంను గెలిపిస్తే బీఆర్ఎస్‌ను పాతరేస్తాం

- బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోంది అందుకే
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య లోపాయికారీ ఒప్పందం
- ఓట్లు వేయకుంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లే
- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఫైర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. భాగ్యనగరంలో మజ్లిస్ పార్టీని గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీని పాతరేస్తామని అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్

..మిగతా 2 లో





## హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు.. అమరావతిలో ప్రకంపనలు..!

- టీడీపీ ఎమ్మెల్యేకు షాకిచ్చిన హైడ్రా
- 17 ఎకరాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు
- ప్రభుత్వ భూమిని ఆక్రమించారన్న హైడ్రా
- దీని విలువ రూ.2వేల కోట్లుగా అంచనా
- తన భూమే అంటున్న టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

..మిగతా 2 లో

## ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

- హైదరాబాద్‌లో మాకు బలం లేదు
- ఎమ్మెల్యే ఎన్నికల్లో అందుకే అభ్యర్థిని పోటీలో పెట్టలేదు
- ఓటింగ్‌కు మా పార్టీ నేతలు దూరం
- బీఆర్ఎస్‌కు చెందిన ఎవరూ ఓటు వేయొద్దని ఆదేశాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. ఎన్నికకు హాజరు కావద్దని పార్టీ తరఫున విప్ కూడా జారీ చేస్తామని చెప్పారు. "కాంగ్రెస్,

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
20.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్, బీజేపీలే అడ్డు

మొదటిపేజీ తరువాయి

వాటర్ ఫ్రంట్ ను సందర్శించింది. టోక్యో మహానగరం మధ్య నుంచి పారే సుమిదా నది రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేసిన తర్వాత పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. టోక్యో నగరం మధ్యన జల రవాణాకు అనుగుణంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడం, సుమిదా నది పక్క నుంచి పొడవాటి ఫ్లైఓవర్, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు టోక్యో నగర రూపురేఖలను ఎలా మార్చిందనే విషయాలను ఈ ప్రతినిధి బృందం పరిశీలించింది. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరాన్ని మహా అత్యద్భుతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం టోక్యో రివర్ ఫ్రంట్‌ను క్షణ్ణంగా పరిశీలించింది.

**22 వరకు కొనసాగనున్న పర్యటన**

ఈనెల 16న ప్రారంభమైన సీఎం రేవంత్ రెడ్డి జపాన్ కొనసాగుతూ ఉంటుంది. ఈ పర్యటన సీఎం రేవంత్ దిగ్గజ కంపెనీలైన సోనీ, టయోటా, తోషిబాల సీఈవోలతో భేటీ కానున్నారు. ఇవాల్టికి నాలుగో పర్యటన జపాన్‌లో పర్యటిస్తున్న సీఎం సుమారు రూ.40 వేల కోట్ల పెట్టుబడులపై ఎంవోయూ చేశారు. జపాన్‌లోని పలు ప్రాంతాలను సందర్శిస్తున్నారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను సీఎం వీక్షించారు. ఇప్పుడు జపాన్‌లోని తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 22 వరకు ముఖ్యమంత్రి జపాన్ పర్యటన సాగనుంది.

# మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

**హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో మంటలు**

**వెంటనే అప్రమత్తమై ఆర్పివేసిన సిబ్బంది**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రమాదం తప్పింది. శనివారం నాడు భూ భారతి చట్టం2025 అవగాహన సదస్సు కోసం నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలెక్టరేట్ ప్రాంగణంలో హెలికాప్టర్ ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో మంత్రి పొంగులేటితో పాటు కాంగ్రెస్ నేతలకు ప్రమాదం తప్పింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ధరణితో రైతులకు నరకం

తరువాయి భాగం

చట్టమని.. ఇది పేద ప్రజలను రైతులను అధ:పాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా, జోగులాంబ గద్వాల జిల్లాల్లో జరిగిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణితో చాలామంది అన్నదాతలు ఇబ్బందులు పడ్డారని, ఆత్మహత్యలకు కూడా వెనుకాడలేదని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. గతంతో 'రైతుబంధు' బీఆర్ఎస్ తొత్తులకు మాత్రమే ఇచ్చే వారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ సర్కార్ తీసుకున్న నిరంకుశ నిర్ణయం వల్ల సామాన్యులు కూడా ఇబ్బందుల పడ్డారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పెద్దల కుటుంబాలకు మాత్రమే ఉపయోగపడేలా 'ధరణి' చట్టం తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల మాటలను వినట్లేదనే గత సర్కార్ వీఆర్ఏ వ్యవస్థను లేకుండా చేసిందని ఫైర్ అయ్యారు. రైతుల భూసమస్యలను సమూలంగా పరిష్కరించేందుకే తాము 'భూభారతి' చట్టాన్ని తీసుకొచ్చామని అన్నారు. గ్రామల్లో రెవెన్యూ అధికారులు పర్యటించి పైసా ఖర్చు లేకుండా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాలొన్నారు.



# ఎంఐఎంను గెలిపిస్తే బీఆర్ఎస్‌ను పాతరేస్తాం

తరువాయి భాగం

ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేటీఆర్ ప్రకటనపై రాజాసింగ్ స్పందించారు.ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటించడంతో బీఆర్ఎస్ బండారం బట్టబయలు అయిందని రాజాసింగ్ అన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ మూడు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ఖతమైనట్లే అని రాజాసింగ్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.జనాలను రెచ్చగొట్టడానికే ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మీటింగ్ పెట్టారు అని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆరోపించారు. ఒవైసీ నీకు దమ్ముంటే ఈ రోజు మీటింగ్ లో నిజం చెప్పు అని అడిగారు. వక్ఫ్ సవరణ బిల్లుపై వాస్తవాలను మీరు చెప్పలేరు.. వక్ఫ్ భూములు అమ్మించింది మీరే.. కబ్జా చేసింది మీరే అని పేర్కొన్నారు. తక్కువ రెంట్లకు తీసుకుంది మీరే.. అల్లాహ్ ఇచ్చిన ల్యాండ్ అమ్మ వద్దని ఎప్పుడు గుర్తుకు రాలేదా.. బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ ల్యాండ్ సేఫ్ గా ఉండాలని ఈ చట్టం తీసుకొచ్చిందని రాజా సింగ్ తెలిపారు.

# కొందరినే టార్గెట్ చేస్తున్నారా..?

తరువాయి భాగం

వ్యతిరేకంగా ట్వీట్లు చేశారు. తాజాగా ఆమె ఈ వివాదంపై స్పందిస్తూ.. నోటీసులకు సమాధానం ఇచ్చానని తెలిపారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా, పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చానని ఆమె పేర్కొన్నారు.

**2వేల మందిని విచారిస్తారా..?**

స్మితా సబర్వాల్ తన రీట్వీట్‌పై వివరణ ఇస్తూ.. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా, పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చానని ఆమె పేర్కొన్నారు. తనతో పాటు 2వేల మంది అదే పోస్టును షేర్ చేశారని, వారందరిపై కూడా చర్యలు తీసుకుంటారా? అని పోలీసులను ప్రశ్నించారు. అలా జరగకపోతే కొందరిని మాత్రమే ప్రత్యేకంగా టార్గెట్ చేసినట్లవుతుందన్నారు. ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లవుతుందని స్మితా సబర్వాల్ పేర్కొన్నారు.



**ఏఐ ఫొటోలపై సర్కారు సీరియస్..**

కాగా, కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి పెద్దఎత్తున వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూముల్లో చెట్లు తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అడ్డుకోవడంతో ఉద్రక్తతలు చోటు చేసుకున్నాయి. సోషల్ మీడియా వేదికగా దీనిపై పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. చెట్లు తొలగింపునకు సంబంధించిన కొన్ని ఏఐ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తెలంగాణ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొంతమంది ఉద్దేశపూర్వకంగానే ఏఐ ఫొటోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడింది. ఈ మేరకు అలాంటి వారిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఫేక్ ఫొటోలు రీపోస్టు చేశారంటూ పోలీసులు ఆమెకు నోటీసులు అందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

తరువాయి భాగం

టీడీపీ, బీజేపీని ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారు. కేసీఆర్ దీక్ష, పోరాటంతోనే తెలంగాణ వచ్చింది. ప్రజలు ఏ పాత్ర ఇచ్చినా బీఆర్ఎస్ సమర్థంగా పోషిస్తుంది. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. 17 నెలల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ బాగా పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల పేరుతో అరాచకాలు చేస్తోంది. రాష్ట్ర బీజేపీ ఎంపీలు కాంగ్రెస్‌ను ఒక్క మాట కూడా అనరు. 17 నెలల్లో తెలంగాణకు బీజేపీ ఒక్క పైసా పని చేయలేదు. హెచ్‌సీయూ భూములపై మోదీ ఎందుకు విచారణ జరిపించట్లేదు? తెలంగాణ కాంగ్రెస్, భాజపా ఒక్కటే. మతం పేరిట రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఆమోదించరు'' అని కేటీఆర్ తెలిపారు.

ఇప్పుడు జరగబోయే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికీ ఓటు వేయొద్దు అన్నారు. ఆ రోజు ఎన్నికల్లో పాల్గొనవద్దు.. ఎవరూ ఓటుకు వెళ్లకుండా విప్ కూడా ఇస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఉన్న మన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు ఎవరూ ఓటు వేయడానికి వెళ్లొద్దని సూచించారు. ఎవరైనా విప్ ధిక్కరించి ఓటింగ్ కు వెళితే వారిపై చర్యలు తీసుకుంటాం.. ఓటు ఉన్న వాళ్లకు విప్ ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రారెడ్డిలను కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు.. అమరావతిలో ప్రకంపనలు..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమణదారులపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లతో విరుచుకుపడుతూ అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయగా.. ఇప్పుడు ఏకంగా రూ. 2 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడే లక్ష్యంతో ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టింది హైడ్రా. ఈ ఆపరేషన్‌లో భాగంగా కొండాపూర్‌లోని హఫీజ్‌పేట్‌లో దాదాపు 17 ఎకరాల్లో ఉన్న భారీ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది శనివారం (ఏప్రిల్ 19న) కూల్చివేశారు. అయితే.. హైడ్రా చర్యలు హైదరాబాద్‌లో తీసుకుంటుంటే.. అందుకు సంబంధించిన ప్రకంపనలు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. ఏపీలోని మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు హైడ్రా భారీ షాక్ ఇచ్చింది. హైడ్రా కూల్చివేసిన భూములు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు చెందినవి కావడంతో ఈ వ్యవహారం రెండు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక సిట్టింగ్ ఎమ్మెల్యేకు చెందిన ఆస్తులను హైడ్రా కూల్చివేయడం ఇదే మొదటిసారి. అందులోనూ ఏపీ అధికార పార్టీ ఎమ్మెల్యే భూముల్లో నిర్మించిన కట్టడాలను హైడ్రా బుల్డోజర్లు నేలమట్టం చేయడం.. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

హాఫిజ్ పేట సర్వే నెంబర్ 79లో వసంత కృష్ణప్రసాద్ కు 39ఎకరాల భూమి ఉంది. వాటిలో ఐదుఎకరాలను రైల్వే లైన్ విస్తరణ కోసం ఇచ్చారు. మిగిలిన పదిహేడు ఎకరాల్లో విల్లాలు కట్టి అమ్మారు. మిగిలిన భూమిని కూడా డెలవప్‌మెంట్ కు ఇచ్చారు. అయితే ఆ భూములు ప్రభుత్వానివన్న సమాచారం రావడంతో హైడ్రా అధికారులు ఉదయమే బుల్ డోజర్లతో వచ్చి కూల్చివేశారు. ఈ కూల్చివేతలపై కృష్ణ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2005లోనే తాము ఈ భూమిని కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. ఈ ల్యాండ్ పై ఎలాంటి అభ్యంతరాలు లేవని రంగారెడ్డి కలెక్టర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చినట్లుగా తెలిపారు.

తమ భూమిపై ఫిర్యాదులు వచ్చినట్లుగా తెలియడంతో గతంలోనే వసంత కృష్ణప్రసాద్ హైడ్రా కమిషనర్ ను కలిశారు. భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించారు. కానీ హైడ్రా అధికారులు తమ ఆఫీసు మొత్తాన్ని కూల్చేశారని వసంత కృష్ణ ప్రసాద్ విమర్శించారు. అర్బన్ సీలింగ్ యాక్ట్ కింద ఆనాటి ప్రభుత్వం నోటీసులు ఇస్తే తాను జరిమానా కట్టి క్రమబద్ధీకరించుకున్నానని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇరవై ఏళ్లు అవుతోందని .. ఆ భూమిపై ఎలాంటి కేసులు లేవని స్పష్టం చేశారు. ఆ భూములు పైగా వంశస్థులవని.. ప్రభుత్వానికి కావన్నారు. సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చిందన్నారు. కూల్చివేసిన ఆఫీసుల్లో కీలకమైన డాక్యుమెంట్లు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి దేశంలో లేనప్పుడు ఇలా చేయడం ఏమిటని..ఆయన ఉండి ఉంటే కలిసి ఉండేవాడినన్నారు.

అయితే రంగనాథ్ మాత్రం హాఫీజ్ పేట సర్వేనెంబర్ 79/1 పూర్తి అక్రమం అని చెబుతున్నారు. ఆ భూమి మొత్తం ప్రభుత్వానిదేనని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హైడ్రా ఎంక్వైరీలో అది ప్రభుత్వ భూమి అనితేలిందన్నారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ ఉన్నా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు.

# 22న ఇంటర్ ఫలితాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలను ఈ నెల 22 న విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా 22 న ఉదయం 12 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని విద్యాభవన్ లో ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని పేర్కొన్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ tgbie.cgg.gov.in లలో వారి ఫలితాలను చూసుకోవచ్చని సెక్రటరీ తెలిపారు. విద్యార్థులు ఏవైనా సందేహాలు, సలహాల కొరకు ఐవీఆర్ పోర్టల్ 9240205555 ను అలాగే హెల్ప్ డెస్క్ ie@telangana.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు 9,96,971 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలను మార్చి 5 నుంచి 25 వరకు నిర్వహించారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 4, 88, 448 మంది, సెకండియర్ పరిక్షలకు 5,08,253 మంది విద్యార్థులు హాజరయ్యారు. మార్చి 18 నుంచే స్పాట్ వాల్యుయేషన్ ను 19 కేంద్రాల్లో ప్రారంభించిన ఇంటర్ బోర్డు అనుకున్న సమయానికే ఫలితాలు వెలువరించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. తొలిసారిగా రాండం రీవాల్యుయేషన్ సైతం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటర్మీడియట్ బోర్డు జాగ్రత్తలు తీసుకుంది. దాదాపు 60 వేల మంది ప్రతి సంవత్సరం రీ వాల్యుయేషన్ కు అప్లై చేస్తున్నారని దృష్టిలో పెట్టుకుని పాస్ మార్కులకు దగ్గర్లో ఉన్న వారి పేపర్లను రీవాల్యుయేషన్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో రెండు దశల్లో పరిశీలన చేసిన తర్వాతే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావించింది. సీజీజీ ఆమోద ముద్రలతో ప్రభుత్వం అనుమతి తీసుకుని ఈనెల 22న ఫలితాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి తర్వాత రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ కు సైతం అవకాశం ఇవ్వనున్నారు. నెల రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్నారు.

# వివాదాలకు కేరాఫ్‌గా గ్రూప్1

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గ్రూప్ 1..తెలంగాణలో వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతోందా? గ్రూప్ 1ను అడ్డం పెట్టుకుని గతంలో బీఆర్ఎస్ సర్కార్ ను ఇబ్బంది పెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నించిందా? ఇప్పుడు అదే గ్రూప్ 1 పరీక్షను అడ్డం పెట్టుకుని అధికార కాంగ్రెస్ ఇరకాటంలో పడేయాలని బీఆర్ఎస్ స్కెచ్ వేస్తోందా? దీంతో తెలంగాణలో గ్రూప్ 1 అంటేనే పొలిటికల్ కాంట్రవర్సీగా మారిపోయింది. గ్రూప్ 1లోకి హఠాత్తుగా ప్రత్యక్ష్యమైన ఆ 10మంది అభ్యర్థులు ఎవరన్నది తేలాలని బీఆర్ఎస్‌పట్టుబట్టడంతో ఈ వ్యవహారం ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

తెలంగాణలో గ్రూప్ 1 పరీక్షల వ్యవహారం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలో BRS అధికారంలో ఉన్న సమయంలోను, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గ్రూప్ 1 వివాదం మాత్రం కంటిన్యూ అవుతూనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2011లో గ్రూప్ 1 పరీక్షలు సజావుగా జరిగి రిక్రూట్‌మెంట్ సైతం కంప్లీట్ అయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పోస్టుల భర్తీ కోసం ప్రయత్నాలు జరిగినా సక్సెస్ కాలేదు.బీఆర్ఎస్ హయాంలో 2022లో గ్రూప్ వన్ కోసం మొదటిసారిగా నోటిఫికేషన్ ను విడుదల చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషన్. షెడ్యూలు ప్రకారం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు 2.80 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆ తర్వాత పేపర్ లీకేజీ అయిందనే బాంబు లాంటి వార్త రావడంతో పలు స్థాయిల్లో దర్యాప్తు జరిగిన అనంతరం చివరకు పరీక్షలను రద్దు చేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. రెండోసారి ప్రిలిమ్స్‌ను 2023 జూన్‌లో నిర్వహించింది. బయోమెట్రిక్ విషయంలో సరైన నిబంధన పాటించలేదని, ఓఎంఆర్ షీట్స్ పైన హాల్ టికెట్ నెంబర్ లేదనే కారణంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా కమిషన్ వైఫల్యం బట్టబయలైంది. దీంతో ఆ పరీక్షలు మరోసారి రద్దయ్యాయి. ఇలా బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 పరీక్ష పేపర్ లీక్ అయినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుందట. అప్పటి అధికార బీఆర్ఎస్ సర్కార్ ను ఇరుకున పెట్టేలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసింది. గ్రూప్ 1 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బీఆర్ఎస్ సర్కార్ పెద్దల హస్తం ఉందని కాంగ్రెస్ ఆరోపించింది. అయితే మరోసారి గ్రూప్ 1 పరీక్ష నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించినా విషయం కోర్టు పరిధిలోకి వెళ్లడం, అంతలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం జరిగింది. అక్టోబర్ లో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు 21వేల, 75 మంది హాజరైతే.. ఫలితాలు ప్రకటించే సమయానికి 21వేల 85 మంది అభ్యర్థులు ఉన్నారని ప్రకటించడం వివాదాస్పదమైంది.

నిర్మాణ రంగంలో 30ఏళ్ల అనుభవం. నాణ్యత ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీపడకుండా నిర్ణీత గడువులోగా అందిస్తూ ఇప్పటివరకు 10వేల మంది కొనుగోలుదారులకు చేరువైంది. ఓపెన్ ప్లాట్ల నుంచి మొదలుకుని రెసిడెన్షియల్, కమర్షియల్, మల్టీ ప్లెక్సుల వరకు అన్ని సెగ్మెంట్లలో అనుభవం కలిగిన శాంతా శ్రీరాం హైదరాబాద్ నిర్మాణ రంగంలో తనదైన ముద్రను వేసింది. 90 దశకంలో రెండు ఇండిపెండెంట్ ఇండ్లతో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి ఇప్పటివరకు 80కి పైగా ప్రాజెక్టులను చేపట్టింది. ఇందులో అపార్టుమెంట్లు, లగ్జరీ విల్లాలు, టెక్ పార్కులను నిర్మించిన శాంతాశ్రీరాం సంస్థకు హైదరాబాద్ చుట్టూరా విస్తృతమైన ల్యాండ్ లార్డ్ వ్యవస్థను కలిగి ఉంది. దీంతో నిత్యం కొత్త పుంతలు తొక్కే హైదరాబాద్ నిర్మాణ రంగంలో వినూత్న రీతిలో, సామాన్యుడి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రాజెక్టులను నిర్మిస్తోంది. ప్రైమ్ లోకేషన్, అభివృద్ధికి ఆస్కారం ఉండే ప్రాంతాలే కేంద్రంగా ప్రాజెక్టులను చేపట్టే శాంతాశ్రీరాం యాజమాన్యం... మూడు దశాబ్దాల ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అధిరోహించింది. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ నగరానికి అనువైన జీవన వసతులను అందిస్తున్న సంస్థ.. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రాజెక్టులను చేపడుతూ తన ఉనికి చాటుతూనే ఉంది.




# ముచ్చటైన అన్నదమ్ముల 30ఏళ్ల రియల్ ప్రయాణం

## సిటీ రియాలిటీలో శాంతాశ్రీరాం మార్క్

**చేతి నిండా ప్రాజెక్టులతో నగరంలో విస్తరిస్తున్న కార్యకలాపాలు**

**విశ్వసనీయత, కొనుగోలుదారుల నమ్మకం పొందడమే లక్ష్యంగా రియల్ వ్యాపారం**

**మూడో దశకంలోకి అడుగు పెట్టిన సందర్భంగా శాంతాశ్రీరాం విజయపరంపర**

విశాలభారతి, హైదరాబాద్ :

మూడు దశాబ్ధాల కాలంగా నగరంలో రెసిడెన్షియల్, కమర్షియల్, విల్లా ప్రాజెక్టులను చేపట్టిన శాంతాశ్రీరాం ఎంతో మంది వినియోగదారుల సొంతింటి కలలను సాకారం చేసింది. నిర్మాణ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న ఈ సంస్థకు శ్రమజీవులైన డైరెక్టర్లు లింగయ్య, నర్సయ్యల కష్టమే కొండంత బలాన్నిచ్చింది. మారిన నగర జీవితానికి అనుగుణంగా ఆధునిక మార్పులతో ప్రాజెక్టులను పూర్తి చేస్తూనే... వచ్చే దశాబ్ధం వరకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టాలనే లక్ష్యంతో అభినవ రామలక్ష్మణులు ముందుకు సాగుతున్నారు. 400గజాల విస్తీర్ణంలో ఇండిపెండెంట్ ఇంటితో మొదలైన శాంతా శ్రీరాం ప్రస్థానంలో ఇప్పటివరకు అన్ని ప్రాజెక్టులను చేపట్టింది. ఇండిపెండెంట్ ఇండ్లు, అపార్టుమెంట్లు, కమర్షియల్, ఆఫీస్ స్పేస్ బిల్డింగులు, గేటెడ్ కమ్యూనిటీలు, లగ్జరీ విల్లాలతోపాటు ఓపెన్ ప్లాటింగ్ నిర్మాణాలను కూడా దిగ్విజయంగా పూర్తి చేసింది. అయితే కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులతో మార్కెట్లో తమకు ఉన్న క్రెడిబులిటిని పెంచుకుంటోంది. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాజెక్టులను నిర్మించేలా ప్రణాళికలు చేస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్, షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్సుల వారీగా 3మిలియన్ల చదరపు అడుగుల నిర్మాణం పూర్తి చేయగా, అదేవిధంగా రెసిడెన్షియల్ సెగ్మెంట్లో 3మిలియన్ల చదరపు అడుగులు, 1500ఎకరాల వరకు ప్లాటింగ్ ప్రాజెక్టులను నిర్విఘ్నంగా కస్టమర్లకు అందించింది.

**ప్రైమ్ లోకేషన్లు లక్ష్యంగా...**

దేశ, విదేశాల నుంచి కస్టమర్లను ఆకర్షించే విలక్షణమైన మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిటీ చుట్టూరా కొత్త ప్రాజెక్టులకు ప్రణాళికలను సిద్ధం చేయడంలో శాంతా శ్రీరాం ముందు వరుసలో ఉంటుంది. ఇప్పటి వరకు చేపట్టిన ప్రతి ప్రాజెక్టు కూడా అదే తరహాలో పూర్తి చేయగా, ఆ నిర్మాణాలు ఇప్పుడు ల్యాండ్ మార్క్‌గా మారాయి. అప్పా జంక్షన్ సమీపంలో 1.5 మిలియన్ చదరపు అడుగుల్లో భారీ ప్రాజెక్టు చేపడుతుండగా, సూరారాం వద్ద 2.6మిలియన్ల చదరపు అడుగులు, కిస్మత్ పురాలో ఇండిపెండెంట్ విల్లా ప్రాజెక్టు, అమీర్‌పేట్ భారీ అపార్టుమెంట్, మణికొండలో విల్లాలు, ముషీరాబాద్‌లో అపార్టుమెంట్ ప్రాజెక్టులతో దూసుకుపోతుంది. వచ్చే దశాబ్ధ కాలంలోనే 10 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులను పట్టాలెక్కించేలా కార్యాచరణతో వడివడిగా అడుగులు వేస్తోంది.

**అన్ని సెగ్మెంట్లలో అనుభవం...**

వైవిధ్యమైన ప్రాజెక్టులతో శాంతాశ్రీరాం సంస్థకు నిర్మాణ రంగంలో అన్ని సెగ్మెంట్లతో బలమైన పోర్ట్ పోలియోను కలిగి ఉంది. ఏ ఒక్క సెగ్మెంట్‌కు పరిమితం కాకుండా హైదరాబాద్ రియాల్టీ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులను చేపడుతోంది. ఈ క్రమంలో ఇండిపెండెంట్ ఇండ్లను నిర్మించిన స్థాయి నుంచి ఎదిగి హైరైజ్ కమర్షియల్, రెసిడెన్షియల్, విలాసవంతమైన విల్లా ప్రాజెక్టులను విజయవంతంగా చేపట్టి అరుదైన గుర్తింపు తెచ్చుకున్నది. పనిమంతులైన సిబ్బంది, నిర్మాణ శైలిపై సమగ్ర అవగాహన, పెట్టుబడి ప్రవాహానికి ఏమాత్రం ఇబ్బంది లేకుండా వ్యూహాత్మక విధానంతో ప్రాజెక్టులను చేపట్టడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. ఇలా గడిచిన 30ఏళ్లలో ఏకంగా 80కిపైగా ఓపెన్ ప్లాట్లు, రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులను నిర్మించి హైదరాబాద్ పునర్ నిర్మాణంలో తనవంతు ప్రాతను పోషించింది. ఇప్పటివరకు చేపట్టిన వాటిలో కోర్ సిటీలోని బంజారాహిల్స్, వెస్ట్ మారేదు పల్లి, పద్మారావు నగర్, మెహదీపట్నం, తార్నాక, ముషీరాబాద్ ప్రాంతాలలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, ఐటీ కేంద్రంగా ఉన్న గచ్చిబౌలి, సికింద్రాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, బేగంపేట్, జూబ్లీహిల్స్ 36, పంజాగుట్ట, తార్నాకలో మల్టీప్లెక్స్, కమర్షియల్ ప్రాజెక్టులను పూర్తి చేసింది.




### ఆఫర్డబుల్ ఇండ్లతో చేయూత

**ఇప్పుడున్న ఆర్థిక స్థితిగతుల నేపథ్యంలో సొంతింటి నిర్మాణం అనేది ప్రతి ఒక్కరికి అత్యంత కీలకమైంది. ఆర్థికంగా స్థిరపడినవారికి ఈ విషయం సులభమే కానీ, తక్కువ జీతాలు, ఆదాయం తక్కువగా ఉండే చిరుద్యోగులకు అతిపెద్ద సాహసమే. కింది స్థాయి నుంచి ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థగా ఎదిగిన శాంతాశ్రీరాం ఈ విషయంలో ఎంతో విశాల దృక్పథంతో ఆలోచించి ప్రాజెక్టులు చేపడుతుంది. సొంతింటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే ఈ యాజమాన్యం... ఆఫర్డబుల్ ఇండ్లను అందించడంలో ముందు వరుసలో ఉంటుంది. లగ్జరీ సదుపాయాలతో ఉన్న ప్రాజెక్టులతోపాటు అందుబాటులో ఉండే ప్రాజెక్టులను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. వచ్చే మూడు, నాలుగేళ్ల వరకు ఆఫర్డబుల్ సెగ్మెంట్‌లో రియల్ అమ్మకాలకు గిరాకీ ఉండే నేపథ్యంలో వాటిని కొంత ప్రాధాన్యత నిస్తూ పోర్ట్ ఫోలియోను డిజైన్ చేసింది. ఇలా సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే వారికి వెన్నంటి ఉంటూ సామాన్యుడికి వైవిధ్యమైన ప్రాజెక్టులతో చేయూతనిస్తోంది.**

**చేతి నిండా ప్రాజెక్టులు...**

రెసిడెన్షియల్, కమర్షియల్ సెగ్మెంట్లలో పదుల సంఖ్యలో డిజైన్ చేసిన శాంతా శ్రీరాం సంస్థకు చేతి నిండా ప్రాజెక్టులు ఉన్నాయి. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో అప్పా జంక్షన్ కేంద్రంగా బోధి వృక్ష లగ్జరీయస్ రెసిడెన్షియల్ ప్రాజెక్టును చేపట్టగా... సుస్థిర జీవనాన్ని కోరుకునేవారికి ఎంతో అనువుగా చేపట్టింది. ప్రశాంతమైన పర్యావరణం, విశాలమైన విస్తీర్ణంతో ఉండేలా చేపట్టిన ఈ ప్రాజెక్టు కొనుగోలుదారులకు వైవిధ్యమైన జీవన అనుభూతులను అందిస్తోంది. డబుల్, త్రిపుల్ బెడ్రూం ఫ్లాట్లతో ఆధునాతన సౌకర్యాలు కలిగిన గృహ సముదాయంగా మారింది. ఐటీ కారిడార్‌కు సమీపంలో, అవుటర్ రింగు రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరువగా ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని నిర్మించిన బోధి వృక్ష హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో అరుదైన ప్రాజెక్టుగా నిలుస్తోంది. కాంక్రీట్ జంగిల్ లాంటి గృహా సముదాయాలతో కిక్కిరిపోతున్న ఈ నగరంలోనూ పర్యావరణహితమైన ప్రాజెక్టుగా నిర్మిస్తుండటంతో ఐజీబీసీ ప్లాటినిమ్ రేటింగ్‌ను సొంతం చేసుకున్నది. ఇక బహదూర్ పల్లిలో కేంద్రంగా 15.52 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన కల్పవృక్ష ప్రాజెక్టు లేక్ వ్యూ హోమ్స్ గా గుర్తింపు పొందింది. ఆఫర్డబుల్ రేంజ్‌తో 600 నుంచి 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే రెండు క్లబ్ హౌజ్‌లను కొనుగోలుదారులకు అందిస్తోంది. వీటితోపాటు ప్లే ఏరియా, ఇండోర్ యాక్టివిటీస్, స్విమ్మింగ్ పూల్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ వంటి మరెన్నో సదుపాయాలతో చకచక నిర్మాణ పనులు చేపడుతోంది. ప్రస్తుతం ఫ్లోరింగ్ పూర్తి కాగా, అమీర్ పేట్ కేంద్రంగా శాంతా శ్రీరాం పినాకిల్, కిస్మత్ పురాలో బ్రూక్ వుడ్స్ విల్లా ప్రాజెక్టు, ఐటీ స్పేస్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న గచ్చిబౌలిలో 8 ఎకరాల విస్తీర్ణంలో 19 అంతస్తులతో ఉండే రెండు భారీ టవర్లను హెచ్‌ఎండీఏ అనుమతులతో చేపట్టింది. అదేవిధంగా అత్యంత రద్దీ ప్రాంతమైన ఆర్టీసీ క్రాస్ రోడ్డులో శాంతా శ్రీరాం ఓడియన్ పేరిట 2.6లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ప్రాజెక్టులను చేపట్టి బ్రాండ్ న్యూ రిక్రియేషనల్ ప్రాజెక్టును నిర్మించింది. అదేవిధంగా సికింద్రాబాద్ కేంద్రంగా చేపట్టిన దూన్డో మాల్ ప్రాజెక్టు మరో ఐకానిక్ కమర్షియల్ కాంప్లెక్స్ మారనుంది. మొత్తం 4.6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో ఉన్న కమర్షియల్ స్పేస్ డిమాండ్‌కు అనుగుణంగా చేపట్టింది. అదేవిధంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డులోనే సుదర్శన్ మల్టీ ప్లెక్స్ ను లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్ స్పేస్‌లోనూ పోర్టుపోలియో పరిమాణాన్ని పెంచుకుంటోంది. ఇలా నగర వ్యాప్తంగా చేతి నిండా కమర్షియల్, రెసిడెన్షియల్, విల్లా ప్రాజెక్టులను కలిగి ఉంది.

### విశ్వసనీయతకు ప్రతీక ఆ ఇద్దరూ...

**సుదీర్ఘ కాలం పాటు వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహించడం నేటి సమాజంలో కుటుంబ వ్యవస్థలో పెద్ద సవాలే అని చెప్పాలి. కానీ గడిచిన 30ఏళ్లుగా ఇద్దరూ అన్నదమ్ములే విశ్వసనీయతను పెంచుకుంటూ నిర్మాణ రంగంలో కొనసాగుతున్నారు. తాము నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టినప్పుడు చదరపు అడుగుకు రూ. 30- నుంచి 50 నిర్మాణ వ్యయం ఉంటే ఇప్పుడు రూ. 4వేలు దాటిన కూడా రిపీటెడ్ కొనుగోలుదారులే తమ పెట్టుబడిదారులుగా ఎంతో మందిని కలిగి ఉన్నారు. 20ఏళ్లుగా ఇప్పటికీ తమ వ్యాపార ప్రయాణంలో తమతోపాటు నడుస్తున్నారంటే కొనుగోలుదారులకు ఈ ఇద్దరి అన్నదమ్ములపై ఉన్న విశ్వసనీయతతోనే సాధ్యమని చెప్పాలి. ఒకసారి శాంతాశ్రీరాంలో కొనుగోలు చేశారంటే... వారే భవిష్యత్తులో పెట్టుబడిదారులు మారేలా ప్రాపర్టీలకు అప్రిషియేషన్, తమపై నమ్మకం కూడా పెరిగేలా ప్రాజెక్టులను చేపడుతోంది. ఇలా అరుదైన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఇరువురు అన్నదమ్ములు తమ పాత్రను పోషిస్తూ కొనుగోలుదారుల నమ్మకానికి ప్రతీకగా నిలుస్తున్నారు.**


30 Years Celebrations


30 Years Celebrations


30 Years Celebrations

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
20.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్యే

- ప్రజాశాంతి పార్టీ అధినేత కే.ఏ పాల్
- రన్ ఫర్ జీసస్ శాంతి పాదయాత్రలో పాల్గొన్న కే.ఏ పాల్

**పటాన్ చెరు,విశాలభారతి**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై ప్రజా శాంతి పార్టీ అధినేత కే.ఏ పాల్ సంచలన వాఖ్యలు చేశారు. ప్రవీణ్ ది యాక్సిడెంట్ కాదు హత్యేనని చెప్పారు. తనకు ఆస్పత్రి నర్సులు ఈ విషయాన్ని చెప్పారని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ ను తాగుబోతుగా చిత్రీకరించడం ఘోరమన్నారు. పోలీసులపై ఒత్తిడి ఉన్నందుకే ప్రమాదంగా చెప్పారని కేఏ పాల్ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో క్రిస్టియన్ కమ్యూనిటీ సమావేశానికి కేఏ పాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్ నుంచి పటాన్ చెరు మైత్రి గ్రౌండ్ వరకు చేపట్టిన రన్ ఫర్ జీసస్ శాంతి పాదయాత్రలో కేఏ.పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ దేశాలలో యుద్ధాలను ఆపే శాంతి దూతగా పనిచేశానన్నారు. వచ్చే ఎన్నికల నాటికి సీఎం రేవంత్ రెడ్డి సైతం నాకే ఓటు వేస్తారని, అవసరమైతే కలిసి పనిచేస్తామన్నారు. అన్ని కులాలను, మతాలను గౌరవించాలన్నారు. రాముడు కరోనా ప్రియుడని కత్తి మహేశ్ దూషించటాన్ని నేను ఖండిస్తున్నానని అన్నారు. ప్రవీణ్ ది ముమ్మాటికీ హత్యేనని, పోలీసులు తప్పుడు రిపోర్టులు అందించి యాక్సిడెంట్ గా చెప్పడం సరికాదన్నారు. చాలా దేశాల ప్రధానులు నన్ను ప్రధానిగా కోరుకుంటున్నారన్నారు. హిందువులు, ముస్లీంలకు వేల కోట్ల రూపాయలు ఫించన్లు అందించామన్నారు. 18 పార్టీల సహకారం తనకు ఉందన్నారు. 38 మంది బీజేపీ ఎంపీలు తనను ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రపంచ దేశాలలోని డిక్టేటర్లు కూడా నా అనుచరులేనని కే.ఏ పాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, రన్ ఫర్ జీసస్ కార్యక్రమ ప్రతినిధులు, వివిధ చర్చిల పాదర్లు, క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

**జగిత్యాల, విశాలభారతి:**



రాయికల్ మండలం తట్లవై గ్రామంలో ఐకేపీ సెంటర్ ను ఏపీఎం రాజేశం, సీఈసీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సురేందర్ నాయక్, ఏఈఓ నరేష్ కలిసి ప్రారంభించారు. రాజేశం మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరి ప్రభుత్వ సబ్సిడీలను వినియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# బొడ్రాయి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**



మండలంలోని పంచముకి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ఈ మహోత్సవంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు.పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరియు గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు..అలాగే, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి. సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**గరిడేపల్లి, విశాలభారతి:**



మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన యువకుడుని గుర్తించిన తల్లితండ్రులు. మృతుడు దుశర్ల రాము, వయసు. 35 సం" కరక్కాయల గూడెం, మోతే మండలం అనునతను నేరేడుచర్ల మండలం పరిధిలోని దిర్శించర్ల గ్రామంలోని తన బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు వస్తుండగా అప్పన్నపేట గ్రామ శివారులోని క్రషర్ మిల్లుల వద్దకు చేరుకునేసరికి ఎదురుగా వచ్చిన కారు ఢీకొని దుశర్ల రాము ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు అయినాయి వెంటనే అతనిని 108లో హుజూర్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందడంతో కోదాడ ఆస్పత్రిలోని మార్చురీలో మృత దేహాన్ని ఉంచారు. మృతుని తండ్రి దుశర్ల వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నరసయ్య తెలిపారు.




# తాటిపాములలో ఘనంగా బడిబాట

**తిరుమలగిరి, విశాలభారతి:**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకోసం ప్రైవేట్ పాఠశాలల తరహాలో ఇంటింటికి బడిబాట కార్యక్రమం, ర్యాలీ తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో తాటిపాముల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన విద్య ప్రభుత్వ బడులలో అందుబాటులో ఉన్నందున, తాటిపాముల గ్రామంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకుని చక్కని విద్య పొందాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు కాటే సత్తయ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలు, అంకితభావం కలిగిన టీచర్స్ వున్నందున ఏ ఒక్క విద్యార్థి ప్రైవేట్ బడికి వెళ్లొద్దని కోరారు. తదనంతరం 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ట్విన్నింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా తాటిపాముల హైస్కూల్ ను పరిచయం చేశారు. కార్యక్రమంలో ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలకేంద్రంలోని లొడంగి కుటుంబసభ్యుల ఆద్వర్యంలో నిర్మించిన ఈదమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి. పాల్గొన్న టిపిసిసి సభ్యుడు డాక్టర్.లక్ష్మీ నారాయణ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎస్సి,ఎస్టీ,బీసీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు,మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి.

**సూర్యాపేట, విశాలభారతి:**

గత నెల రోజుల నుండి ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట హెచ్ పి సి ఎల్ వద్ద గల ఐకెపి కేంద్రాల రైతులతో కలిసి సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట నేరెడుచర్ల రహదారి పై గంటన్నర పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుండి ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కోసం రైతులు ధాన్యం రాశులు పోసి ఎదురు చూస్తున్న అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. ధాన్యం కాంటాలు వేయడంలో ఎగుమతి కొరకు లారీల కేటాయింపు సరిగా లేదని అన్నారు. 20 రోజుల క్రితం రెండు లారీలు ఎగుమతి చేసి మిల్లర్ల వద్దకు పంపితే నేటికి దిగుమతి కాలేదని, పైగా వేరే లారీలను కూడా మిగిలిన ధాన్యం ఎగుమతికి పంపలేదని తెలిపారు. ఒక మండలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దూరపు ప్రాంతాల బిల్లులకు కేటాయించడంతో దిగుమతి విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తేమ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి కేంద్రాల్లో సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోనీ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై అధికారులు, తహసిల్దార్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు నాగిరెడ్డి, శేఖర్ రెడ్డి, నాయకులు గుండాల పుల్లయ్య, రైతులు పాల్గొన్నారు.




# జాబ్ మేళాను విజయవంతం చేయండి

**దేవరుప్పల, విశాలభారతి:**

ఈ నెల 21 సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల బృందవన్ గార్డెన్ లో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ యువజన దేవరుప్పుల మండల అధ్యక్షుడు నవీన్ నాయక్ తెలిపారు.బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నిర్వాహణలో 10 ఎమ్ఎన్ సి కంపెనీలు,వివిధ 100 కంపెనిలలో సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బిటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులని తెలిపారు .ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పానుగంటి కృష్ణ, జోగు కిరణ్, సామ్రాట్, అరుణ్, దేవారాజు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు తల్లులకు పోషణ పక్షం ఎగ్జిబిషన్

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలం సీతారాంపురం గ్రామం గ్రామ పంచాయతీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన అనుబంధ ఆహారం గురించి ఇంట్లో తినే ఆహారం కాకుండా అంగన్వాడీ కేంద్రంలో పాలు, పప్పు, గుడ్లు, ప్రతిరోజు గర్భిణీలకు అంగన్వాడి కేంద్రంలో బాధ్యతగా ఉంటాయి, కాబట్టి తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి విచ్చేసి స్వీకరించాలని అన్నారు. అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మనిస్తాము అని అన్నారు. అలాగే సూపర్వైజర్ శ్రీదేవి గారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రు పాలు గంటలోపు తప్పకుండా పట్టించాలి, ఏడవ నెల నుండి అనుబంధం ఆహారము ఇస్తూ తల్లిపాలు కొనసాగించాలి, రెండు సంవత్సరాల వరకు తప్పకుండా తల్లిపాలు పట్టించాలి, బాలామృతంతో కూడిన ధాన్యాలను పిల్లలకు తినిపించాలి, అలా తినిపించడం వలన పిల్లలు ఆరోగ్యరీత్యా జీవితాంతం మెరుగుపరిచిన తల్లి అవుతారు, కే శారద పి పవిత్ర ఎస్ స్వప్న హెచ్ఎంపద్మ మరియు తల్లులు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో ఘనంగా జీసస్ ఫర్ రన్ కార్యక్రమం

**పటాన్ చెరు,విశాలభారతి**



ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సమానత్వానికి దోహదం చేశాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహనాల ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి ఒక్కరి పట్ల ప్రేమ, అనురాగం ఆప్యాయతతో మెలగాలని క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వవ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, జీవన్, నరేష్, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
20.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## భక్తులే లక్ష్యంగా ఆన్‌లైన్ మోసాలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** దేశవ్యాప్తంగా మతపరమైన యాత్రికులు ,పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఆన్‌లైన్ బుకింగ్ మోసాల గురించి హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) శనివారం (ఏప్రిల్ 19) ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది.ఆన్ లైన్ పేమెంట్లు చేసేముందు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలిని సూచించింది. పేమెంట్ చేసే ముందు ఉపయోగించే వెబ్ సైట్లను ఒకసారి చెక్ చేసుకోవాలని తెలిపింది. గూగుల్, ఫేస్ బుక్, వాట్సాప్ లలోని వచ్చిన లింకులపై క్లిక్ చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అధికారిక ప్రభుత్వ పోర్టల్స్ లేదా నమ్మకమైన ట్రావెల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే బుకింగ్‌లను చేసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ కోరింది. ఏదైనా మోసం జరిగితే పౌరులు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయడం ద్వారా జరిగిన మోసాలను వెంటనే తెలపాలని కోరింది. కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ బుకింగ్‌లను అధికారిక పోర్టల్ www.heliyatra.irctc.co.in ద్వారా మాత్రమే చేయవచ్చు. సోమనాథ్ ట్రస్ట్‌కు గెస్ట్ హౌస్ బుకింగ్‌లను ట్రస్ట్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చేయవచ్చని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# GENERAL NEWS



## మంచినీళ్లయినా ఇవ్వండి లేదా మా మోటార్ లైనా ఇవ్వండి

- మున్సిపల్ కార్యాలయం ముందు మహిళల ఆందోళన.
- కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలి అంటూ వేడుకోలు.

**సూర్యాపేట, విశాలభారతి:** వేసవి కాలం తీవ్ర మంచినీటి ఎద్దడితో విలవిలలాడుతున్నామని రెండు మూడు రోజులకు ఒకసారి అరగంట పాటు నల్లా వస్తే ఆ నీళ్లు ఏ మూలకు సరిపోవడం లేదని నల్లకు మోటార్లు పెట్టామని మా మోటార్లు తీసుకువచ్చి పై ట్యాంకులకు నీళ్లు ఎక్కిం చుకునే అవకాశం లేకుండా చేశారని 43వ వార్డుకు చెందిన మహిళలు మా మోటార్ లైనా ఇవ్వండి లేదా మంచినీరైన అందించండి అంటూ అధికారులను వేడుకున్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేసి మాట్లాడారు. వేసవి కారణంగా మంచినీళ్లు సరిగా రావడం లేదని దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంపులో మోటర్ పెట్టి పైన ట్యాంకులకు నీళ్లు ఎక్కించుకుంటే అవి నల్లాకు పెట్టామంటూ మా మోటార్లు మున్సిపల్ అధికారులు అక్రమంగా తీసుకు వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వచ్చే అరగంట పాటు నల్ల నీటిని పైకి ఎక్కించుకునేందుకు మోటార్లు లేవన్నారు. నల్లాకు తాము ఎలాంటి మోటార్లు పెట్టలేదని మున్సిపల్ అధికారులు మేము నల్లాకు మోటర్ పెట్టామని అక్రమంగా మా మోటర్లు గుంజుకొచ్చారని అన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులను అడిగితే కలెక్టర్ ఆదేశాలని దాటవేస్తున్నారని అన్నారు. కలెక్టర్ గారు స్పందించి మాకు మంచినీళ్లయిన అందించాలి లేదా మా మోటార్లైన ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి రమణ, సూరపల్లి భాగ్య, స్వాతి, సౌదం సక్కుబాయి, రాధా రుక్మిణి, నీరజ, ఇందిర, భాగ్యమ్మ, సత్తెమ్మ, సోమయ్య ఉన్నారు.





## కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం.
- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**కూకట్ పల్లి, విశాలభారతి:** నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎంఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము ,ప్రవీణ్ నేత, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన లబ్ధిదారులకు రుణసహాయం అందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అని నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెజస్ కోరారు. శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్స్ ,సంబంధిత అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా జిల్లాలో 60,502 దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని వారికి కావలసిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, డిఆర్డిఏ పిడి వివి. అప్పారావు ,డిటి డి ఓ శంకర్, డిఎండబ్ల్యూ ఓ జగదీశ్వర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆర్ దినేష్ కుమార్, ఐఓబి బ్యాంకు మేనేజర్ వి.నాగబాబు, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవి ,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం. సురేష్ ,కెనరా బ్యాంక్ మేనేజర్ ఎస్ కళ్యాణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజేష్, బ్యాంక్ ఆఫ్ మలేషియా తిరుపతమ్మ, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీ ఈ జేఏసీ సంగారెడ్డి జిల్లా కో చైర్మన్ గా సయ్యద్ సాబేర్ అలీ ఎన్నిక పట్ల హర్షం

**పటాన్ చెరు,విశాలభారతి:** ఎస్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ టీజీ ఈ జేఏసీ సంగారెడ్డి జిల్లా కో చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా జిల్లా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబేర్ అలీకి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యమాన్ని ఉధృతం చేసి పెండింగ్ సమస్యల సాధనకు సాబేర్ అలీ పిలుపును శిరోధార్యంగా భావిస్తూ ఎస్టీయు సైన్యం, ఉపాధ్యాయ లోకం ముందుంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సాబేర్ అలీ మాట్లాడుతూ 1952 నుండి ఇప్పటివరకు ఉద్యోగులు అనుభవిస్తున్న సౌకర్యాలు అన్ని పోరాట ఫలితమేనని, ఇప్పుడు కూడా పోరాటమే శరణ్యమని అన్నారు. ఇందుకు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారు. జిల్లా చైర్మన్ గా ఎంఏ వహీద్, సెక్రెటరీ జనరల్ గా వైద్యనాథ్ తో పాటు జిల్లా బాడీని ఎన్నుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస




రాథోడ్, రమేష్ కుమార్, రమణ కుమార్, ఉపాధ్యాయ నేతలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మెరిసిన తెలంగాణ

- శ్రీ చైతన్య విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య

**మేడిపల్లి, విశాలభారతి:** ఒలంపియాడ్ ఫలితాల్లో గోల్డ్ మెడల్స్ తో సత్తా చాటిన బోడుప్పల్ తెలంగాణ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గర్వించదగిన విజయాలు సాధించారని ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. వివిధ తరగతుల విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లతో పాటు విలువైన బహుమతులు అందుకున్నారు. ప్రథమ బహుమతిగా,ఆర్ దీక్షిత్,(7వ తరగతి) లేనోవో స్మార్ట్ ట్యాబ్ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి ఆద్య ప్రవీణ్ (3వ తరగతి), బి శివదీప్ (8వ తరగతి) స్మార్ట్ వాచ్, తృతీయ బహుమతి ఏ.సహస్ర, ఆర్ సాయి సంజన (6వ తరగతి) వైర్లెస్ స్మార్ట్ హెడ్సెట్, నాలుగో బహుమతి, ప్రణీత(4వ తరగతి) ఐదవ బహుమతి కె, అక్షిత, ఆర్ యాశిస్(9,7వ తరగతి) కాలేజీ బ్యాగ్,హాట్ బాక్స్ పొందారు. ఇతర విద్యార్థులు కూడా గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేందర్ మాట్లాడుతూ. శ్రీ చైతన్య బోడుప్పల్ విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటి చెప్పడమే కాకుండా. వారి సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇలాంటి పోటీలు అవసరం. మా పాఠశాల విద్యార్థులకు పోటీ శి లతను పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏ.జీ.ఎం ఖాసిం అలీం, హై స్కూల్ కో ఆర్డినేటర్ రమేష్, ప్రైమరీ కో ఆర్డినేటర్ తులసి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్ దీపక్, సి ఇంచార్జ్ నరేష్, ప్రైమరీ ఇంచార్జ్ అనిత, పి పి టి ఇంచార్జ్ సప్న బోధనా మరియు బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే వేడుకలు

- ఆట పాటలతో సందడి చేసిన విద్యార్థులు
- మంచి విద్య అందించడమే గోల్డెన్ స్కూల్ లక్ష్యం.
- స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్
- `పిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్.

**ఎల్కతుర్తి, విశాలభారతి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే (సెలబ్రేషన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల యాజమాన్యం మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు డ్యాన్స్ లతో సందడి చేశారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ మాట్లాడుతూ. గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తి




చేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందని విద్యార్థులకు బోధించే విద్య మొదటి దశలోని తీర్చిదిద్ది ఉన్నతమైన చదువుల వైపు మళ్లించడమే మా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ లక్ష్యం అని తెలిపారు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులను అన్ని రంగాల్లో వారి భవిష్యత్తును ఉన్నతమైన శిఖరాలుగా నిర్మించుకోవడానికి బాటలు వేయడమే నా స్కూల్ యొక్క ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఐశ్వర్య అంకిత స్రవంతి చందన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మాయమాటలతో ప్రజలు మోసపోయినరు

- మళ్ళీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నరు
- 27న వరంగల్ సభకు భారీగా తరలి రావాలి
- బీఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి** కాంగ్రెస్ మాయ మాటలతో తెలంగాణ ప్రజలు మోసపోయినారని, మళ్లీ కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని బీఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. శనివారం జిన్నారం మండలం గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్లో ఈ 27న జరగబోయే చలో వరంగల్ సభలో భాగంగా ఏర్పాటు చేసిన





జిన్నారం మండలం, బొల్లారం మున్సిపాలిటీ సన్నాహక సమావేశంలో ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి, తెలంగాణ తల్లి, అమరవీరులు స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని అన్నారు. ఇప్పుడు మళ్లీ కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 27న వరంగల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పటాన్ చెరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమి రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, యువ నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బీజేపీకి కట్టు బానిస

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న మీరు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన మీరు, మీ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని.. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందని సంచలన ఆరోపణలు చేశారు. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన మీరు.. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్ అని ప్రశ్నించారు. పదేళ్లలో మోదీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదం అన్నారు. కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీకి ఊడిగం చేసిది నిజం కాదా? అని ప్రశ్నించారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

ఎల్కతుర్తి,విశాలభారతి: ఈనెల 27వ తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో రజతోత్సవ మహాసభ సభాస్థలిని పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు నెరవేర్చని హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచిందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మికి ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు అందించడం లేదని, ప్రజలకు పెన్షన్లు సైతం అందక దుర్భర పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు కావస్తున్న సందర్భంగా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ మహాసభకు ప్రజా సంఘాలు, మహిళలు, పురుషులు, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బండా ప్రకాష్, వొడితల సతీష్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర, బోయినపల్లి వినోద్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, మండల నాయకులు పిట్టల మహేందర్, శ్రీపతి రవీందర్, మునిగడప శేషగిరి, ఎల్తూరి స్వామి, తంగెడ నగేష్, హనుమకొండ పోరెడ్డి రవీందర్ రెడ్డి, కదారి రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## పేదల కడుపు నింపేందుకు సన్నబియ్యం పంపిణీ

- గరిబోళ్ల ఆరోగ్యం, ఆత్మగౌరవం పెంచిన కాంగ్రెస్ సర్కార్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- ముత్తంగిలో దళితుల ఇంట్లో రేషన్ బియ్యంతో భోజనం
- భోజనం పెట్టిన విఠల్ కుటుంబాని శాలువాతో సత్కరించిన నీలం

పటాన్ చెరు,విశాలభారతి: పేదింటి బిడ్డలు పస్తులుండకుండా ప్రతి పెదోడి కడుపు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగిలో దళిత సోదరుడు సాదుల విఠల్ ఇంట్లో రేషన్ సన్న బియ్యంతో వండిన భోజనం వారి కుటుంబసభ్యులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా సన్నబియ్యం పంపిణీతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలనపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి ఆ కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల ప్రజలు సానుకూలంగా సమాధానం చెప్పి ఇందిరమ్మ పాలన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ద్వారా గరీబోళ్ల కడుపు నింపడంతో వారికి ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు. నిరంతరం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద బిడ్డ కడుపు నింపాలనే తలంపుతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాలన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు పెద్దదిక్కుగా దేశానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని కొనియాడారు. అందుకు సన్న బియ్యం పంపిణీతో పాటు సబ్సిడీ ద్వారా 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్, పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను ఉదహరించారు. గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో దివాలా తీసిన తెలంగాణను ఒకవైపు గాడిలో పెడుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ సర్కార్ ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా పాలన కొనసాగిస్తుందన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని విడతలవారీగా అమలు చేసే విధంగా సర్కార్ ప్రణాళికబద్ధంగా ముందుకు పోతుందన్నారు.
నిరంతరం పేదోడి సంక్షేమం కోసం ఆలోచిస్తు కడుపునిండా బువ్వ పెట్టి, వారి ఆర్థిక అభ్యున్నతికి సంక్షేమ పథకాల అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి ప్రభాకర్ రెడ్డి, ముత్తంగి మాజీ ఎంపీటీసీ గడ్డ యాదయ్య, నాయకులు తూర్పు శ్రీను,అశోక్,సన్నీ యాదవ్, శంకర్, దశరథ్, వెంకటేష్, శ్రీను, ప్రవీణ్, కాళిదాస్, రాజు, బాలరాజు, శ్రీకాంత్, యాదయ్య, శ్రీ రామ్, సోమేష్, సత్యానారాయణ, దత్తు, నందు, కార్యకర్తలు, విఠల్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగాల ఫలితం వర్గీకరణ

- వర్గీకరణ అమలు ఆనందోత్సాహం
- డా.రుద్రావరం లింగస్వామి

విశాలభారతి, ఓయూ: ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని చేసిన సుదీర్ఘ పోరాటం విజయాన్ని సాధించింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తూ రెండు ప్రభుత్వాలు జీవో 19, జీవో 33 లను జారీ చేస్తూ అమలులోకి తీసుకురావడం అత్యంత అభినందనీయం, ఆనందోత్సహం అని మాదిగ దండోర ఉద్యమకారుల వేదిక చైర్మన్ డా.రుద్రవరం లింగస్వామి మాదిగ అన్నారు.ఇది ఎంతోమంది త్యాగాల ఫలితం వర్గీకరణ అన్నారు.మాదిగ జాతిని గెలిపించడం వర్గీకరణ సాధించడంలో ఓయూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ప్రొఫెసర్ల పాత్ర చెరప లేనిదని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వర్గీకరణ ఉద్యమాకి మొదటి నుండి కలమై గలమై బలమై నిలబడ్డ ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. సి.కాసిం, చీఫ్ వార్డెన్ కొర్రెముల శ్రీనివాస్ మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో స్వీట్లు పంచుకొని ఆనందోత్సవాన్ని పంచుకున్నారు. పి డి ఎస్ యు సుమంత్, సామాజిక విద్యార్థి సంఘం అజయ్, మాదిగ దండోరా ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు జిల్లా వెంకటేష్, నక్క రమేష్ ,డప్పు భాస్కర్, గాయకులు రమేష్, ,నరసింహ,విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ లను క్రమబద్ధీకరించాలి

- ఓయూ సమ్మెలో పాల్గొన్న అధ్యాపకులు

విశాలభారతి, ఓయూ: తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో బడ్జెట్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్లని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వంపై ర్యాలీలు, సభలు సమావేశాల ద్వారా తమ నిరసనని తెలియజేసినప్పటికీ ప్రభుత్వము ఇప్పటివరకు ఎలాంటి సానుకూల నిర్ణయము తీసుకోని కారణంగా స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ శనివారం నుండి నిరవధిక సమ్మెకు పిలుపు ఇచ్చారు. స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట ఓయూ పరిధిలోని నిజాం కాలేజ్, సైఫాబాద్ కాలేజ్ , సికింద్రాబాద్ పీజీ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, టెక్నాలజీ కాలేజ్, డిస్ట్రిక్ పీజీ కాలేజెస్ తో పాటు వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్లు నిరవధిక సమ్మె లో పాల్గొని తమ నిరసనని తెలియజేశారు. నిరవధిక సమ్మె కారణంగా యూనివర్సిటీలోని అడ్మినిస్ట్రేషన్ మరియు తరగతులను బోధించకుండా బహిష్కరించారు. ప్రభుత్వము ఇప్పటికైనా కొంతమంది అధికారుల తప్పుడు మాటలని నమ్మకుండా యూనివర్సిటీలలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ టీచర్ల న్యాయమైన డిమాండ్ ని పరిష్కరించాలని యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో విద్య పూర్తి ఉంటూ పడుతున్న సందర్భంగా ప్రభుత్వము ఇకనైనా మేల్కొని యూనివర్సిటీ కాంటాక్ట్ టీచర్లకి ఉద్యోగ భద్రతతో కూడిన యుజిసి పే స్కేల్ తో బేసిక్, డిఎ మరియు హెచ్ఆర్ఏ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కాంట్రాక్ట్ టీచర్లు డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వము తక్షణమే స్పందించకుంటే రానున్న రోజులలో ఉద్యమము మరింత ఉధృతంగా సాగుతుందని తద్వారా ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని కావున తక్షణమే ప్రభుత్వము కాంట్రాక్ట్ అధ్యాపకులకు పరిష్కారాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ పాండేయ్య, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ఓ కృష్ణయ్య డాక్టర్ సిహెచ్ వెంకటేష్, డాక్టర్ రాజు,డాక్టర్ సత్యం, డాక్టర్ నీరజ కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.



## తలసేమియా చిన్నారుల కోసం
## రక్తదాన శిబిరం అభినందనీయం

- 53 యూనిట్ల రక్తం సేకరణ
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

కూకట్ పల్లి, విశాలభారతి: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,తెరల శ్రీనివాస్,దొంతుల అన్నయ్య,నాయకులు చంద్రకాంత్,సంజీవ రెడ్డి,లక్ష్మీ హరినాథ్,నారాయణ,రమేష్,నిర్వాహకులు,నవీన్,నగేష్,అజిత్,శివకుమార్,ప్రవీణ్,పబ్బ నరేష్,లింగ వేణుగోపాల్,సతీష్,రమాకాంత్,ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శిచంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి ,జమీల్,వెంకటరమణ టెంపుల్ ఛైర్మెన్ ప్రవీణ్ కుమార్ గుప్తా,ఉప్పల రమేష్ గుప్తా తదితరులు పాల్గొనడం జరిగింది.



## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్
## గ్రహీతకు ఘన సన్మానం

కూకట్ పల్లి, విశాలభారతి: ఇటీవల జరిగిన ఓ సంగీత ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఎమ్.జె. పరంజ్యోతిని శనివారం తన కార్యాలయంలో బాలనగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు అభినందించి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ చూపి మంచి పేరు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీతను సన్మానించడం ఒక గౌరవంగా పరిగణించ బడుతుందని పేర్కొన్నారు.ఈ అవార్డును సాధించిన వ్యక్తి ఒక ప్రత్యేకమైన ఘనత సాధించాడని భావిస్తారని ఈసందర్భంగా అన్నారు. రానున్న భవిష్యత్తులో పరంజ్యోతి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి లెవెల్స్ పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం డివిజన్లోని డిఫెన్స్ కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి సంబంధిత జలమండలి సిబ్బందితో కలసి లెవెల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించి, కాలనీవాసులకి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నాచురల్ స్లోప్ కు అనుగుణంగా పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని తెలపడం జరిగింది. ఈ పరిశీలనలో జలమండలి సూపర్వైజర్ బాలు తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
20.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ధాన్యం దిగుబడిలో దేశంలో తెలంగాణ రికార్డ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్ లో రైతులు సాగు చేసిన 57 లక్షల ఎకరాలలో 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేసి, 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఈ సీజన్ లో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. శనివారం పౌర సరఫరాల శాఖా కేంద్ర కార్యాలయంనుండి పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహన్, జాయింట్ కమిషనర్ ప్రియాంకా ఏలే, డైరెక్టర్ ప్రసాద్, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదిలాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం రెండు సీజన్ లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని ఇది తెలంగాణాలో కాకుండా దేశంలోనే అరుదైన రికార్డ్ నమోదు చేసుకుందన్నారు. ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా ప్రస్తుత రబీ సీజన్ లో 57 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు.




# భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ విజయవంతం చేయాలి

- **సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా,అబ్దుల్లాపూర్ మెట్టు మండల్, రావి నారాయణరెడ్డి కాలనీ3 సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. తేదీ 21,22 రోజున శంషాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను విజయవంతం చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరికీ ఇంద్రమ్మ ఇళ్ళను కట్టి ఇవ్వాలని, విద్య వైద్య ఉచితంగా అందించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కార్మికునికి పదివేల రూపాయలను పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తూ మృతి చెందితే వారికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, డెలివరీ అయిన కార్మికురాలకు 50వేల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మేరా హరి సింగ్ నాయక్,బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్,బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, జిల్లా కోశాధికారి కేతరాజు నరసింహా, ధూపం నిరంజన్, సాకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ విగ్రహం దిమ్మను కూల్చిన మున్సిపల్ సిబ్బంది

- **మున్సిపల్ కమిషనర్ నాగమణి వివరణ**

**కీసర,విశాలభారతి :** కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడం శ్రీనివాస్ సంఘం నాయకులు శనివారం కీసర ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల చీర్యాల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కోసం ఈ నెల 16వ తేదీ చీర్యాల గ్రామం వై జంక్షన్ వద్ద దిమ్మ నిర్మాణం చేయడం జరిగింది. కొంత మంది రాజకీయ వివక్షతో ఆ యొక్క దిమ్మని తొలగించాలని అధికారులకి పిర్యాదు చేయగా దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ వద్దకి కీసర మండల అంబెడ్కర్ సంఘము కమిటీ సభ్యులం అంత కలిసి వెళ్లి రోడ్డుకి ఇబ్బంది లేదని తమరు సహకరీంచాలని కోరినట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగమణి అంబేద్కర్ దిమ్మను పరిశీలన చేసి తదుపరిగా సహకరిస్తా మని కమిషనర్ తెలిపారు. కానీ మా సంఘం నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా శుక్రవారం రాత్రి 3 గంటల సమయంలో భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం చేసిన దిమ్మేను పూర్తిగా నేల మట్టం చేశారని పేర్కొన్నారు. కమిషనర్ యధా స్థితిలో ఆ యొక్క అంబేద్కర్ విగ్రహానికి నిర్మించిన దిమ్మేను మళ్ళీ పునర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసంఘం నాయకులు శీలం మల్లేష్,బత్తుల ఆంజనేయులు,కంచ మీద సంతోష్,బక్కని కుమార్ తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ కమిషనర్ నాగమణి వివరణ కోరగా నాకు చిర్యాల్ వార్డు కార్యాలయంలో వై జంక్షన్ వద్ద ఒక్క దిమ్మ ఏర్పాటు చేయడం నిజమే కానీ అది అంబేద్కర్ ది అని అక్కడ ఎక్కడ రాసి లేదు అయిన వార్డులో ఒక్క రోడ్డు పక్కన దిమ్మ ఏర్పాటు చేయాలి అంటే కనీసం మున్సిపాలిటీకి సమాచారం అయిన ఇవ్వాలి కదా అని అన్నారు.రోడ్డుపై ఒక్క దిమ్మ ఏర్పాటు చేశారు అని ఆది భవిష్యత్తులో ట్రాఫిక్ కి ఇబ్బంది కలుగుతుంది అని కూల్చడం జరిగింది అని తెలిపారు.





# మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు

- **బహుజన సమాజ్ పార్టీ నాయకులు గ్యార మల్లేష్**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లోని బలిజగూడ వెళ్లే రోడ్డు నందు శాంతినగర్ కు చేరువలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పెద్ద చెట్టు కూలిపోయి రోడ్డుకు అడ్డుగా పడిపోయింది, రాకపోగులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని స్థానిక బహుజన సమాజ్ పార్టీ నాయకులు గ్యార మల్లేష్ తెలిపిన సమాచారం మేరకు వెంటనే స్పందించి రోడ్డుపై దారికి అడ్డంగా పడ్డ చెట్టును తొలగించిన మున్సిపల్ సిబ్బంది,అధికారులకు తాను ఇచ్చిన కంప్లైంట్ మేరకు వెంటనే స్పందించి శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆ చెట్టుకొమ్మలను క్లియర్ చేసిన సిబ్బంది కి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు, ఎవరికి ఎలాంటి ప్రాణం నష్టం, రోడ్డు ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకున్నందుకు అధికారులకు బహుజన సమాజ్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.




# ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ప్రారంభం

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తండ్రి క్రీ"శే" స్వర్గీయ కళ్లెం పెంటా రెడ్డి జ్ఞాపకార్థం అఖిలేష్ రెడ్డి ఆతని స్నేహితులు ఏర్పాటుచేసిన చలివేంద్రాని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇన్ఫర్మేషన్ కాలనీ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అఖిలేష్ రెడ్డి అతని స్నేహితులను కార్పొరేటర్ అభినందించి శాలువతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో అఖిలేష్ రెడ్డి , ప్రణవ్, మల్లేష్, ఖాజా, నాగ గౌడ్, చరణ్ గౌడ్, బీజేపీ నాయకులు బాలు నాయక్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# కధం తొక్కిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు.. శనివారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఇ.డి ఆఫీస్ ను ముట్టడి చేసి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి తో పాటు యువజన కాంగ్రెస్ నాయకుల ను బలవంతంగా అరెస్టు చేసి బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించిన కేంద్ర పోలీసు బలగాలు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నాగార్జున, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశివుడు, పెద్ద అంబర్ పేట్ యువజన కాంగ్రెస్ నాయకులు పాలడుగు నితిన్ తో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలిచే మ్యాచ్‌లో ఓడిన రాజస్థాన్

**విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:** ఐపీఎల్ 2025 లో లక్నో రాజస్థాన్ రాయల్స్ పై లక్నోసూపర్ జయింట్స్ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. మ్యాచ్ మొత్తం రాజస్థాన్ చేతిలో ఉన్నప్పటికీ చివరి ఓవర్లో ఆవేశ్ ఖాన్ మ్యాజిక్ చేయడంతో సంచలన విజయాన్ని అందుకుంది. జైపూర్ వేదికగా శనివారం (ఏప్రిల్ 19) జరిగిన ఈ మ్యాచ్ లో రాజస్థాన్ పై 2 పరుగుల తేడాతో నెగ్గింది. చివరి ఓవర్లో విజయానికి 9 పరుగులు అవసరం కాగా ఆవేశ్ ఖాన్ 6 పరుగులే ఇచ్చాడు.

భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (52 బంతుల్లో 74:5 ఫోర్లు, 4 సిక్సర్లు) కు తోడు కెప్టెన్ పరాగ్ (39).. 14 ఏళ్ళ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ (34) పోరాడినా ఫలితం లేకుండా పోయింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసి మ్యాచ్ ఓడిపోయింది. రాజస్థాన్ కు 8 మ్యాచ్ ల్లో ఇది ఆరో ఓటమి కాగా.. మరోవైపు లక్నోకి 8 మ్యాచ్ ల్లో ఇది ఐదో విజయం.

181 పరుగుల లక్ష్య ఛేదనలో రాజస్థాన్ కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఓపెనర్లు సూర్యవంశీ, జైశ్వాల్ బౌండరీల వర్షం కురిపిస్తూ అదరగొట్టారు. తొలి వికెట్ కు 8.4 ఓవర్లలోనే 85 పరుగులు జోడించి సూపర్ స్టార్ట్ ఇచ్చారు. వీరిద్దరి ధాటికి రాజస్థాన్ పవర్ ప్లే లో 61 పరుగులు చేసింది. 9 ఓవర్లో మార్కరం సూర్యవంశీ (34)ని ఔట్ చేసి లక్నోకి తొలి వికెట్ అందించాడు. ఆ తర్వాత కాసేపటికే నితీష్ రానా 8 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ దశలో పరాగ్, జైశ్వాల్ బాధ్యతగా ఆడుతూ జట్టును ముందుకు తీసుకెళ్లారు. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీ కొడుతూ రాజస్థాన్ ను విజయం దిశగా తీసుకెళ్లారు. ఈ క్రమంలో జైశ్వాల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జైశ్వాల్, పరాగ్ స్వల్ప వ్యవధిలో ఔటవ్వడంతో చివర్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తీవ్ర ఒత్తిడిలో హెట్ మేయర్, జురెల్ బ్యాట్ ఝుళిపించలేకపోవడంతో రాజస్థాన్ కు ఓటమి తప్పలేదు. లక్నో బౌలర్లలో మార్కరం, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన లక్నోమార్కరం (45 బంతుల్లో 66:5 ఫోర్లు, 3 సిక్సర్లు), బదోనీ (50) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో హసరంగా రెండు వికెట్లు తీసుకున్నాడు. ఆర్చర్, సందీప్ శర్మ, దేశ్ పాండే తలో వికెట్ తీసుకున్నారు.

# మరో రెండు రోజులు వానలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ భాఖ హెచ్చరించింది. క్యూమిలోనింబస్ మేఘాలు కమ్ముకొని అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విపరీతమైన ఎండలు, మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారుతోంది. సాయంత్రం వరకు ఈదురుగాలులు, వడగడ్ల వానలు కురుస్తున్నాయి.

ఏప్రిల్ 20న ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఇక వచ్చే మూడు రోజులు అధిక ఎండలు నమోదయ్యే అవకాశం.. ప్రస్తుతం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. అధిక ఎండలతో పలు ఉత్తర, ఈశాన్య జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

# పోలీస్ డైరీ అంటే ఏమిటి....?



భారత రాజ్యాంగం ప్రకారం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ప్రస్తుతం అమలులో లేదు అని గమనించగలరు) లేదా బి. న్. స్. స్. ప్రకారం న్యాయ సూత్ర హక్కులను బాధితులకు అలాగే నేర ఆరోపికి చట్ట ప్రకారం కల్పించడం జరిగింది. ఎక్కువ జనాభా కలిగిన భారతదేశంలో పోలీసుల యొక్క పాత్ర "లా అండ్ ఆర్డర్" విషయంలో చాలా క్రియాశీలకమైన పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో నేర విచారణలో భాగంగా పోలీస్ అధికారులు క్రిమినల్ ప్రొసీజర్ లేదా బి. న్. స్. స్. లోని నియమ నిబంధనలను మాత్రం తప్పక పాటించాలి. ఇందులో భాగంగా సెక్షన్ 192 భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం పోలీస్ డైరీ గురించి చెబుతుంది. పోలీస్ డైరీ అంటే ఒక పోలీస్ అధికారి ఏదైనా ఒక కేసు విషయంలో విచారణలో భాగంగా ఏ సమయానికి నేరానికి సంబంధించిన విషయం తెలిసింది. ఎవరు చెప్పారు. ఎవరైనా ఫిర్యాదు చేసారా లేదా మరే విధంగా సమాచారం అందింది తో పాటు ఆ విషయం తెలిసిన తరువాత నేరస్తలానికి ఎప్పుడూ వెళ్ళాడు వెళ్ళిన క్రమంలో ఏం చేశాడు, ఎంత మేరకు ఇన్వెస్టిగేషన్ చేశాడు, పంచనామా, సాక్షుల స్టేట్మెంట్ల తో పాటు నేర పరిసర ప్రాంతం యొక్క మ్యాప్ లను ప్రిపేర్ చేసిన విషయాలను క్రమం తప్పకుండా పోలీస్ డైరీ లో వారు పూర్తిగా రాయాలి. సాక్షులు ఏం చెప్పారో కూడా రాయాలి. అలాగే పోలీస్ డైరీ లో విచారణలో చేసిన విషయాలను పేజీ నంబర్ల తో సహా వేయాలి. సంబంధిత కోర్టులో ఆ కేసు ట్రయల్ కి వచ్చినప్పుడు అట్టి పోలీస్ డైరీని కోర్టు గనుక ఏదైనా ఒక విషయం పట్లా స్పష్టత తీసుకోవాలనుకున్నప్పుడు అట్టి పోలీస్ డైరీ నీ తీసుకు రమ్మని పోలీస్ వారిని ఆదేశించచ్చు. ఈ నేపధ్యంలో ఆ పోలీస్ డైరీ నీ నేర విచారణ ఖైదీ ఆ డైరీ నీ ట్రయల్ లో భాగంగా చూడటానికి వీలు లేదు. ఒక వేళా ఆ పోలీస్ డైరీ నీ ఇన్వెస్టిగేషన్ అధికారి జ్ఞాపకం చేసుకోవడానికి ఉపయోగిస్తే అప్పుడు నేర విచారణ ఖైదీ ఆ పోలీస్ డైరీ నీ ఉపయోగించు కోవచ్చు. పోలీస్ డైరీ నీ "పార్ట్ వన్ కేసు డైరీ" అని కూడా పిలుస్తారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 172 కూడా పోలీస్ డైరీ చెబుతుంది. కాబట్టి పోలీస్ అధికారులు తప్పకుండా పార్ట్ వన్ కేసు డైరీ నీ అతిక్రమించకుండా చేస్తే అనుకోని సందర్భంలో కోర్టు గనుక పోలీస్ డైరీ నీ విచారణలో భాగంగా తీసుకురమ్మని పిలుపునిస్తే కేసు రికార్డు లో పొందుపర్చిన విషయాలు లేదా సాక్ష్యాలు పోలీస్ డైరీ లో గనుక ఎలాంటి భిన్నాభిప్రాయం లేకుండా సరిగ్గా వివరించిన యెడల ఒక పారదర్శకమైన విచారణ చేపట్టిన వారిగా పోలీస్ వారికి కీర్తి ప్రతిష్టలు మరింత పెరగడంతో పాటు కోర్టుకు కూడా పోలీస్ అధికారులు చేసిన ఇన్వెస్టిగేషన్ పై నమ్మకం ఏర్పడటమే గాక నేరస్తులను కోర్టు చేత చట్టం ప్రకారం శిక్షించడానికి చట్ట ప్రకారం దోహదం చేసిన వారు కావొచ్చు. తద్వారా సమాజంలో నేరం చేసిన వాడికి శిక్ష తప్పదన్న సంకేతాన్ని తెలియజేయవచ్చు. కాబట్టి పోలీస్ డైరీ క్రిమినల్ కేసులలో చాలా క్రియాశీలకమైన పాత్ర పోషిస్తుందని గమనించగలరు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు 2025(1) ALT (Crl.) 121 (A.P.) తీర్పులో పోలీస్ డైరీ ప్రాముఖ్యతను పోలీసులకు మరోసారి గుర్తుచేసింది.

**రాచకొండ ప్రవీణ్ కుమార్**
**న్యాయవాది**
**9491369109**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక




## cinema updates



బ్లాక్ బస్టర్ హిట్ దంగల్ మూవీతో బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా సనా షేక్ మంచి గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాతోనే పాన్ ఇండియా లెవెల్ లో పాపులర్ అయిన ఆ నటి.. అంతకుముందు తెలుగులో కూడా నటించింది. రీసెంట్ గా తెలుగు నిర్మాతపై క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేసి వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ బ్యూటీ.. తన ప్రేమ వ్యవహారంపై ఓపెన్ అయింది! దీంతో ఆమె ఇన్ స్టాగ్రామ్ పోస్ట్.. ఇప్పుడు ఫుల్ వైరల్ గా మారింది. అయితే చీరలతో తనకు పూర్తి స్థాయి ప్రేమ ఉందని రాసుకొచ్చింది. అదిరిపోయే శారీలో దిగిన పిక్స్ షేర్ చేయగా.. ఇప్పుడు ఇన్ స్టాలో ఆమె ఫోటోలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. స్పెషల్ ఇయర్ రింగ్స్ పెట్టుకున్న అమ్మడు.. చీరలో ఇచ్చిన పోజులు వేరే లెవెల్ అని చెప్పాలి. ఒక్క ఫోటో ఓ రేంజ్ లో ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. చీరలో అదిరిపోయారని చెబుతున్నారు. అందమే అసూయ పడేలా ఉన్నారని అంటున్నారు. శారీ లవ్ అంటూ హ్యాష్ ట్యాగ్ ఇస్తూ లైక్స్ కొడుతూ సందడి చేస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. మొట్టమొదటి ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్షా జీవితం ఆధారంగా రూపొందిన వార్ డ్రామా సామ్ బహదూర్ మూవీతో రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఫాతిమా. ఇప్పుడు అనురాగ్ బసు దర్శకత్వం వహించిన మెట్రో ఇన్ డినోతో సందడి చేయనుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఫాతిమాతోపాటు ఆదిత్య రాయ్ కపూర్, సారా అలీ ఖాన్, అనుపమ్ ఖేర్, నీనా గుప్తా, పంకజ్ త్రిపాఠి, కొంకణ సేన్ శర్మ, అలీ ఫజల్ తదితరులు నటిస్తున్న ఆ మూవీ జూలై 4వ తేదీన విడుదల కానుంది. అయితే మెట్రో ఇన్ డినో.. 2007లో రిలీజ్ అయ్యి సూపర్ హిట్ గా నిలిచిన లైఫ్ ఇన్ ఏ మెట్రోకు సీక్వెల్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఫాతిమా.. తొలుత ఇష్క్ లో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత కమల్ హాసన్ నటించిన చాచి 420 చిత్రంలో యాక్ట్ చేసింది. అనంతరం పలు సినిమాలు చేసిన ఆమె.. దంగల్ లో రెజ్లర్ గీతా ఫోగాట్ రోల్ పోషించి ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిందనే చెప్పాలి. ఇప్పుడు పలు ప్రాజెక్టుల్లో అవకాశాలు అందుకుని దూసుకుపోతోంది ఫాతిమా.

## దంగల్ నటి లవ్ మ్యాటర్ రివీల్



శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో కోలీవుడ్ స్టార్ ధనుష్ హీరోగా వస్తున్న సినిమా కుబేర. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్.ఎల్.పి బ్యానర్ లో సునీల్ నారంగ్ ఈ మూవీ నిర్మిస్తున్నారు. సినిమాలో మన కింగ్ నాగార్జున కూడా నటిస్తున్నారు. కుబేర సినిమాలో ధనుష్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమా నుంచి లేటెస్ట్ గా ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్ చేశారు. కుబేర సినిమా నుంచి పాయ్ రా.. పాయ్ రా మామా అంటూ సాంగ్ ప్రోమో రిలీజైంది. ఈ ప్రోమోతోనే సాంగ్ పై ఒక మంచి బజ్ క్రియేట్ చేశారు. దేవి మ్యూజిక్ అంటే ఇన్ స్టంట్ గా ఎక్కేస్తాయి. అందులో భాగంగానే కుబేర ఫస్ట్ సాంగ్ ప్రోమో అదిరిపోయింది. ఈ సాంగ్ ని ధనుష్ ఆలపించగా శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. కుబేర సినిమా సాంగ్ ప్రోమోకి ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ధనుష్ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయని తెలుస్తుంది. ఈ సినిమాలో నాగార్జున రోల్ కూడా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. శేఖర్ కమ్ముల ఈ కథను ఆయన స్టైల్ లో తెరకెక్కించబోతున్నారని తెలుస్తుంది. రాయన్ తో సూపర్ హిట్ అందుకున్న ధనుష్ కుబేర సినిమాతో మరో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. కుబేర సినిమా తో పాటు ధనుష్ ఇడ్లీ కొడై సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా ధనుష్ డైరెక్షన్ లో వస్తుంది. కుబేర సినిమాను తెలుగు తమిళంతో పాటు పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. సినిమాపై ఇప్పటికే సూపర్ బజ్ క్రియేట్ కాగా అందుకు తగినట్టుగానే సినిమా నుంచి ప్రచార చిత్రాలు వస్తున్నాయి. ధనుష్ నాగార్జున రష్మిక మందన్న ఈ స్టార్ కాంబినేషన్స్ తో వస్తున్న కుబేర సినిమా సంథింగ్ స్పెషల్ కానుంది. తప్పకుండా ఈ కాంబో అంచనాలను అందుకునే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. శేఖర్ కమ్ముల సినిమా అంటే తప్పకుండా ఆడియన్స్ ని మెప్పించేలా ఉంటుంది. అందులోనూ ధనుష్ తో శేఖర్ కమ్ముల చేస్తున్న ఈ కుబేర మీద భారీ హైప్ ఏర్పడింది. మరి ఈ సినిమాపై ఉన్న ఈ ఎక్స్ పెక్టేషన్స్ కి తగిన ఫలితం ఉంటుందా లేదా అన్నది చూడాలి. ఐతే సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ప్రోమో మాత్రం అదరగొట్టేసిందని చెప్పొచ్చు.

## కుబేర ఫస్ట్ సింగిల్ ప్రోమో అదుర్స్



## పాయల్ రాజ్‌పుత్ బోల్డ్ లుక్

టాలీవుడ్‌లో గ్లామరస్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పాయల్ రాజ్‌పుత్, మళ్లీ తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఇటీవల ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. డార్క్ పర్పుల్ గౌన్‌లో, చక్కని మెటాలిక్ బెల్ట్‌తో, హెయిర్ స్టైలింగ్‌ను రెండు పికీటైల్స్‌లా మార్చి తనను ఒక డిఫరెంట్ గ్లామర్ లుక్‌లో చూపించింది. ముఖ్యంగా ఒక ఫోటోలో కనబడిన తీరు తీరు నెటిజన్లను ఆకట్టుకుంది. పాయల్ ఈ ఫొటోషూట్‌లో స్టైల్‌తో పాటు ఫన్ మూమెంట్స్‌ను కూడా కలిపింది. ఒకవైపు బోల్డ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆకట్టుకోగా, మరోవైపు చిరునవ్వుతో ఫోటోలకే కొత్త స్పార్క్ ఇచ్చింది. "మీ హృదయం ఎల్లప్పుడూ మిమ్మల్ని నడిపించనివ్వండి" అనే క్యాప్షన్‌తో ఈ ఫొటోషూట్‌లో ఉన్న భావోద్వేగాన్ని చెప్పకనే చెప్పింది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను పరిశీలిస్తే.. పంజాబీ చిత్రాలతో ప్రారంభమైన ఆమె ప్రయాణం, 'RX100'తో తెలుగులో బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తరువాత ఆమెను గ్లామర్ బ్యూటీగా చూడటం మొదలుపెట్టారు. 'వెంకీ మామ', 'డిస్కోరాజా', వంటి సినిమాలతో టాలీవుడ్‌లో మంచి మార్క్ ఏర్పరచుకుంది. ఈ మధ్య పాయల్ పోస్ట్ చేసే ఫోటోలు, క్యాప్షన్లు, క్యాజువల్ బోల్డ్ స్టైల్.. వాటన్నిటిలోనూ ఆమె తన అస్తిత్వాన్ని, భావప్రదర్శనను స్పష్టంగా చూపిస్తోంది. ఈ లేటెస్ట్ ఫొటోసెషన్ చూస్తే, పాయల్ గ్లామర్ గేమ్‌ను మరింత హై స్టాండర్డ్‌కు తీసుకెళ్లే దిశగా ఉందని చెప్పవచ్చు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.